
GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 9-9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలకు అడ్డు లేకుండా పోతుంది, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించిన స్థానిక నాయకుల పక్షపాత వైఖరితో జాబితాలో మాత్రం అసలైన లబ్ధిదారులకు చోటు లభించడం లేదు.

2లో




- అనర్హులైన వారి పేర్లను సిఫారస్ చేస్తున్న స్థానిక నాయకులు
- మంత్రిగారు జోక్యం చేసుకోవాలంటున్న అసలైన లబ్ధిదారులు
- స్థానిక ఎన్నికలకు అసలైన లబ్ధిదారుల సెగ తాకేనా?

## భార్యపై కన్నేశాడని స్నేహితుడి హత్య

మద్యం తాగించి.. వైర్లతో మెడకు చుట్టి..

అనుమానం రాకుండా మూసీలో పడేసి..

హత్య కేసును ఛేదించిన అంబర్‌పేట పోలీసులు

2లో





## డ్రగ్ మాఫియా చేతికి సింథటిక్ డ్రగ్స్

శ్రీనివాస్ విజయ్ నెట్‌వర్క్‌లో పాత నేరస్తులు

వారికి మాఫియా లింక్‌లు..!

హైదరాబాద్‌కు వచ్చి డ్రగ్స్ తీసికెళ్లిన ముఠా



# పక్కదారి పడుతున్న సంక్షేమ పథకాలు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** స్థానిక మంత్రి శ్రీధర్ బాబు అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలంటూ అధికారులను ఆదేశించిన.. స్థానిక నాయకులు మాత్రం మంత్రి గారి ఆదేశాలను పక్కన పెడుతూ సొంత పార్టీ కార్యకర్తల పేర్లను జాబితాలో నమోదు చేస్తూ అర్హులైన వారి నోట్లో మన్ను కొట్టే ప్రయత్నం చేస్తున్నారు. దీనిపై పారదర్శకంగా సర్వే జరగకపోవడంతో అనర్హులైన వారి పేర్లను జాబితాలో నమోదు చేసే ప్రయత్నం చేస్తున్నారు స్థానిక నాయకులు... ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాల్లోని అసలైన లబ్ధిదారులను పక్కనపెట్టి ఇండ్లు, భూములు, వ్యాపారాలు ఉన్న కొందరు కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులకే ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు జరగుతుండటంతో నిరుపేదలైన ప్రజలలో తీవ్ర ఆగ్రహ జ్వాలలు వెలుబడుతున్నాయి. అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని మంత్రి గారు భావించిన కొందరు స్వార్థ రాజకీయ నాయకుల పక్షపాత వైఖరితో అర్హులైన నిరుపేద కుటుంబాలకు కన్నీళ్లే మిగిలాయి. స్థానిక సర్వే ఆధారంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు జరుగుతుందని ఉన్నత అధికారులు భావించిన స్థానిక అధికారుల నిర్లక్ష్యపు సర్వేలతో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలలోని నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కల, కలగానే మిగిలిపోతుంది. దీనిపై సంబంధిత అధికారులు పారదర్శక సర్వే నిర్వహించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# డ్రగ్ మాఫియా చేతికి సింథటిక్ డ్రగ్స్

హైదరాబాద్‌లో ముంబై పోలీసులు ఛేదించిన భారీ డ్రగ్ నెట్‌వర్క్‌లో మాఫియా లింక్‌లున్నట్లు ముంబై పోలీసులు అనుమానిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో ముంబైలో అరెస్ట్ అయిన నిందితులకు నేర చరిత్ర ఉండటం, ఈ నెట్‌వర్క్‌లో కీలకంగా వ్యవహరించిన నిందితులకు మాఫియాతో సంబంధాలు ఉండడంతో ఇది అంతర్జాతీయ స్థాయిలో డ్రగ్ స్మగ్లింగ్ జరుగుతున్నట్లు పోలీసులు ఆ దిశగా దర్యాప్తు ముమ్మరం చేశారు. ఆగస్టు 8వ తేదీన నమోదైన ఈ డ్రగ్ కేసులోని నెట్‌వర్క్‌ను ఒక్కొక్కటిగా ఛేదిస్తూ హైదరాబాద్ చర్లపల్లి పారిశ్రామిక వాడలో భారీ ఎత్తున డ్రగ్ తయారవుతున్నట్లు గుర్తించారు. స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి చర్లపల్లిలోని నవోదయ కాలనీలోని వాగ్దేవి ల్యాబ్స్ పేరుతో నిర్వహిస్తున్న కంపెనీలో మెఫిడ్రిన్ డ్రగ్ తయారవుతున్నట్లు నిర్ధారించుకొని నిర్వాహకులు శ్రీనివాస్ విజయ్ వోలేటితో పాటు అతడికి సహకరిస్తున్న తానాజీ పండరినాథ్ పట్వారిని అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. వాగ్దేవి ల్యాబ్స్ నిర్వాహకుడు శ్రీనివాస్ విజయ్ డ్రగ్స్ తయారు చేసి, వాటిని దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు అంతర్జాతీయ మార్కెట్‌కు తరలించే నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకున్నాడు.

# గ్యాస్ సిలిండర్ పేలుడు -ఇల్లు బూడిద



- 6 లక్షల ఆస్తి నష్టం
- మాజీ సర్పంచ్ బాబి సహాయం రూ.50 వేలు

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 8(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ మండలం శ్రీనివాసనగర్ గ్రామంలో వంట గ్యాస్ సిలిండర్ పేలుడు పెద్ద ప్రమాదానికి దారితీసింది. గ్రామానికి చెందిన కొప్పిశెట్టి సత్తిబాబు ఇంట్లో సోమవారం సిలిండర్ భారీ శబ్దంతో పేలిపోవడంతో ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనలో ఇంట్లోని బంగారం, వెండి, దుస్తులు, బియ్యం, గడ్డివాము సహా అన్ని వస్తువులు బూడిదైపోయాయి. మొత్తం ఆస్తి నష్టం సుమారు రూ.6 లక్షల





వరకు జరిగిందని బాధితుడు సత్తిబాబు తెలిపారు. రోజువారీ కూలి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తాను ఇల్లు మంజూరు చేసి, ఆర్థిక సహాయం అందించాలని మిర్యాలగూడ తహసిల్దార్ కార్యాలయానికి వినతిపత్రం సమర్పించినట్లు చెప్పారు. సంఘటన సమాచారం తెలిసిన వెంటనే శ్రీనివాసనగర్ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ బి. వెంకటరమణ చౌదరి (బాబి) అక్కడికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. సత్తిబాబుకు తలదాచుకునే ఇల్లు లేకపోవడంతో పాటు తిండి సమస్య ఎదురవుతుందని గుర్తించిన ఆయన స్వయంగా రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ.. సత్తిబాబు పేద కుటుంబానికి చెందిన వాడని, రోజువారీ కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, దురదృష్టవశాత్తూ ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం తప్పిందని పేర్కొన్నారు. సుమారు రూ.6 లక్షల నష్టం జరిగిన నేపథ్యంలో అధికారులు తక్షణం స్పందించి సత్తిబాబుకు ఇల్లు మంజూరు చేసి సహాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# గ్రామ పాలనకు కొత్త ఊపు -83 మంది జీపీఓలు నియామకం

- 10 మండలాల్లో క్లస్టర్లకు అధికారులు కేటాయింపు
- విఆర్ఒ, విఆర్ఎలలో అర్హులను ఎంపిక చేసిన ప్రభుత్వం
- నిజాయితీగా సేవలందించాలని అధికారులకు సూచన

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 8(క్రైమ్ మిర్రర్):** మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని 10 మండలాలకు ప్రభుత్వం 83 మంది గ్రామ పాలన అధికారులను (జీపీఓలు) కేటాయించింది. ఈ విషయాన్ని సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ వెల్లడించారు. గతంలో రెవిన్యూ శాఖలో విఆర్ఒ, విఆర్ఎలుగా పనిచేసిన వారిలో అర్హతలను బట్టి ఎంపిక చేసినట్లు ఆయన తెలిపారు. మండలాల వారీగా జీపీఓల నియామకాలు ఇలా ఉన్నాయి:

మిర్యాలగూడ -15 క్లస్టర్లకు 16 మంది
అడవిదేవులపల్లి -4 క్లస్టర్లకు 4 మంది
అనుములు -7 క్లస్టర్లకు 7 మంది
దామరచర్ల -8 క్లస్టర్లకు 8 మంది
మాడ్గులపల్లి -9 క్లస్టర్లకు 9 మంది
నిడమానూరు -8 క్లస్టర్లకు 8 మంది
పెద్దవూరు -8 క్లస్టర్లకు 8 మంది
తిరుమలగిరి సాగర్-8 క్లస్టర్లకు 8 మంది
త్రిపురారం -9 క్లస్టర్లకు 9 మంది
వేములపల్లి -6 క్లస్టర్లకు 6 మంది



సమాజానికి నీతి, నిజాయితీతో సేవలు అందించాలనే ఉద్దేశ్యంతో ఈ నియామకాలు జరిగినట్లు సబ్ కలెక్టర్ చెప్పారు. జీపీఓలు సమర్ధవంతంగా పని చేస్తే రెవిన్యూ శాఖపై ప్రజల నమ్మకం మరింత పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.

# భార్యపై కన్నేశాడని స్నేహితుడి హత్య

గోల్నాక, సెప్టెంబర్ 8: తన భార్యపై కన్నేశాడని స్నేహితుడి పై అనుమానం వచ్చి దారుణంగా హత్య చేసిన కేసును అంబర్ పేట పోలీసులు ఛేదించారు. సోమవారం ఈస్ట్‌జోన్ డీసీపీ డాక్టర్ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నర్సయ్యతో కలిసి వివరాలను వెల్లడించారు. బీహార్‌కు చెందిన మహ్మద్ జావీద్ ,మహ్మద్ అమీరుల్ హక్, షోయబ్(30) ముగ్గురు స్నేహితులు. బతుకుదెరువు కోసం నగరానికి వచ్చి బోడుప్పల్ ద్వారకా నగర్‌లో నివాసముంటూ ఫాల్ సీలింగ్ కార్మికులుగా పనిచేస్తున్నారు. %కొంత కాలంగా జూవీద్ భార్యపై షోయబ్ కన్నేశాడనే అనుమానంతో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. షోయబ్ ప్రవర్తనలో మార్పు రాకపోడంతో పథకం ప్రకారం తన మరో స్నేహితుడు అమీరుల్ హక్ తో కలసి షోయబ్ ను హత్య చేయాలని నిర్ణయించుకున్నారు. గత నెల 20న రాత్రి సమయంలో అంబర్ పేట మూసీ పరీవాహక ప్రాంతంలో షోయబ్ కు మద్యం తాగించారు. అనంతరం వైర్లు మెడకు చుట్టి దారుణంగా హత్య చేసి అనుమానం రాకుండా మూసీ పడేసి జావీద్, అమీరుల్‌హక్ అక్కడి నుంచి పరారయ్యారు. ఎగుర్తు తెలియని వ్యక్తి మృత దేహం మూసీలో లభ్యం కావడంతో పోలీసలు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా షోయబ్ స్నేహితుడు ఇ చ్చిన మిస్సింగ్ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు సోమవారం ఇద్దరు నిందితులు మహ్మద్ జావీద్, మహ్మద్ అమీరుల్ హక్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. ఈ కేసు అడిషనల్ డీసీపీ నర్సయ్య పర్యవేక్షణలో ఏసీపీ హరీశ్‌కుమార్, అంబర్‌పేట సీఐ కిరణ్ కుమార్, డీఐ మహ్మద్ హఫీజ్ ఉద్దీన్ బృందం ఛేదించగా డీసీపీ బాలస్వామి వారిని అభినందించారు

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య**




**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి నేరెళ్ల సైదయ్య డిమాండ్ చేస్తూ సోమవారం నాంపల్లి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహించి, మండల తహసిల్దార్ గుగులోతు దేవా సింగర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందని, ప్రతి సంవత్సరం రెండు లక్షల 70 వేలకోట్లు కేటాయించి ప్రతి సంవత్సరం ప్రతి కుటుంబానికి రెండు వందల పని దినాలు కల్పించి, రోజువారి వేతనం 700 రూపాయలు ఇవ్వాలని ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీలో కూడా అమలు చేయాలని, పని ప్రదేశంలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వెంటనే అమలు జరిపి, వ్యవసాయ కార్మిక కుటుంబానికి 12000 ఇవ్వాలి సామాజిక పెన్షన్లను నాలుగు వేలకు, వికలాంగుల పెన్షన్ 6000కు పెంచి అర్హత కలిగిన వారందరికీ మంజూరు చేయాలని, మహిళలకు గృహ లక్ష్మీ పథకం అమలు జరిపి నెలకు 2500 ఇవ్వాలని, ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్లకు ఎస్సీ ఎస్టీలకు ఆరు లక్షలు రూపాయలు ఇవ్వాలని, వ్యవసాయ కార్మికులు 50 సంవత్సరాలు నిండిన వారికి వృద్ధాప్య పింఛన్ 6000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి బుషిపాక యాదయ్య, కానుగుల మహేష్, దామెర రమేష్, ఎస్.కె సైదులు, కోరే యాదయ్య, ఊరే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**విజయవంతమైన టిఎల్ఎం మేళా**



**వాజేడు, సెప్టెంబర్ 08, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు మండల కేంద్రంలో గత కొంతకాలంగా విధులు నిర్వహిస్తున్న 20 మంది ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా గుర్తించి వారికి వాజేడు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం ఆనందరావు, ధర్మవరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వేణుగోపాల్ లతో కలిసి శాలువా కప్పి జ్ఞాపికతో పాటు ప్రశంసా పత్రం ఇచ్చి సత్కరించారు. తమ పనిని గుర్తించి సత్కరించినందుకు సత్కారం పొందిన ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

**విజయవంతమైన టిఎల్ఎం మేళా**

విద్యార్థులకు నాణ్యమైన విద్య సులభ తరంగా అందించాలని ఉద్దేశంతో వాజేడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి తేజావత్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు టిఎల్ఎం కృత్యమేలాను సోమవారం నిర్వహించారు. మండలంలోని 38 పాఠశాలల ఉపాధ్యాయులు తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం అంశాలపై విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే విధంగా బోధనోపకరణాలను తయారు చేశారు. ఈ కార్యక్రమానికి వాజేడు మండల ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు హాజరై బోధన ఉపకరణాలను పరిశీలించారు. తయారుచేసిన ఉపాధ్యాయులను వాటిని తరగతిగదిలో ఏ విధంగా ఉపయోగిస్తారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో పాటుగా బోధనోపకరణాలు అన్ని పరిశీలించి సృజనాత్మకతతో(బోధనోపకరణాలు తయారుచేసిన ఉపాధ్యాయులను ఎంపీడీవో శ్రీకాంత్ నాయుడు అభినందించారు. విద్యార్థులు ఉపాధ్యాయుల సేవలను వినియోగించుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు, మండలంలోని వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాన్ని ఆవిష్కరించిన తెలంగాణ సీనియర్ ఉద్యమ కారుడు తెలగమల్ల లింగయ్య




**క్రైమ్ మిర్రర్ నాంపల్లి:** నల్లగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తా వద్ద తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి ఆధ్వర్యంలో తెలంగాణ బహుజన బతుకమ్మ కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సీనియర్ ఉద్యమకారుడు శ్రీ తెలగమల్ల లింగయ్య కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కోరే సాయిరాం మాట్లాడుతూ ఈనెల 24వ తేదీన నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ బహుజన బతుకమ్మ నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బహుజన బతుకమ్మ రథసారథి విమలక్క పాల్గొంటారు. బహుజన బతుకమ్మ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ అమరవీరుల ఆశయాల సాధన సమితి విజ్ఞప్తి చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులు కొలుకులపల్లి యాదయ్య, రెడ్డి మల్ల రాములు, గిరి స్వామి, జెట్టగోని శ్రీశైలం, కాశమల్ల జంగయ్య, బాణాల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.

**జిల్లా అధ్యక్షుడు వీరమల్ల వెంకన్న**



**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణ ఈనెల 10వ తారీఖున విగ్రహ ఆవిష్కరణ జరుగుతుందని రజక సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వీరమల్ల వెంకన్న అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ మండల కేంద్రంలోని చింత బజార్ లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఈనెల 10వ తారీఖున ఆవిష్కరణ జరుగుతుందని ఈ కార్యక్రమానికి రజక సంఘం నాయకులతోపాటు మేధావులు నాయకులు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు


## నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిఎంని మర్యాదపూర్వకంగా కలిసిన ప్రెస్ క్లబ్ సభ్యులు



**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 08 క్రైమ్ మిర్రర్:** మందమర్రి ఏరియా జిఎం గా నూతన బాధ్యతలు స్వీకరించినటువంటి ఎన్ రాధాకృష్ణ నీ ప్రెస్ క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సన్మానించారు. అనంతరం వారితో మాట్లాడుతూ మైన్స్ ఓసి లలో ఉన్న సమస్యలను కార్మిక సమస్యల గురించి చర్చించగా వారు సానుకూలంగా స్పందించారు.

# బాలాపూర్ గణనాథుడికి కానుకల ఆదాయం 23 లక్షలు

బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)బాలాపూర్ గణనాథుని దర్శనానికి విచ్చేసిన భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం నాడు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యుల ఆధ్వర్యంలో లెక్కించగా 23 లక్షల 13వేల 760 రూపాయలు ఆన్లైన్, హుండిలా రూపంలో కానుకలు వచ్చాయంటూ గణేష్ బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలియజేశారు.





## వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

### హెల్మెట్ మరణాన్ని నివారిస్తుంది : ఇన్స్పెక్టర్ సుధాకర్:

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్)**

ట్రాఫిక్ నియమాలను పాటించడం వలన మీ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడిన వారు అవుతారని తెలిపిన బాలాపూర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ సుధాకర్. ఆదివారం నాడు యాకత్పురలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందడంతో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడడం జరగడంతో సోమవారం నాడు షాహిన్ నగర్ లో సబ్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ తో కలిసి ఇన్స్పెక్టర్ సుధాకర్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సుధాకర్ మాట్లాడుతూ వాహనాలతో ప్రయాణించే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని హెల్మెట్ ధరించడం వలన ప్రమాదాల నుండి మీ జీవితాన్ని సురక్షితంగా కాపాడుకోవచ్చని తెలుపుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వరాదని మైనర్లు వాహనాలు నడిపితే వారితో పాటు వారి తల్లిదండ్రులపై కూడా కేసు నమోదు అవుతుందని తెలుపుతూ ఆదివారం నాడు జరిగిన ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందడంతో పాటు మరో వ్యక్తి తీవ్రంగా గాయపడి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారని వారిద్దరు హెల్మెట్ ధరించి ఉంటే స్వల్ప గాయాలతో బయటపడేవారని హెల్మెట్ ధరించడం అంటే మీరు మీ కుటుంబాని సురక్షితంగా కాపాడుకునే వారు అవుతారని ఇన్స్పెక్టర్ సుధాకర్ తెలిపారు.

## తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బీకే యం యు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి తహశీల్దార్కు వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ అధ్యక్షులు ఎండి జానీ మియా మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మహిళలపై జరుగుతున్న దాడులను అత్యాచారాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. సిపిఐ మండల కార్యదర్శి చాపల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఉప్పునూతల రమేష్, గోసుకొండ లింగయ్య, గురిజ రామచంద్రం, సురిగి చలపతి, గోస్కొండ మారయ్య, ఈదులకంటి కైలాస్,సింగం యాదయ్య, బొజ్జ లక్ష్మీ, పాల్గొన్నారు.




# ఎంజీఐటీలో వన్ డే ఆన్ క్యాంపస్ స్టడీ అబ్రాడ్ ఫెయిర్పై అవగాహన సదస్సు





**గండిపేట(క్రైం మిర్రర్):** మహాత్మాగాంధీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సోమవారం కెరీర్ గైడెన్స్ సెల్(సీజీసీ-ఎంజీఐటీ), గ్లోబల్ ఎడ్యుకేషన్ అండ్ కెరీర్స్ ఫోరం(జీఈసీఎఫ్) సంయుక్తంగా వన్ డే ఆన్ క్యాంపస్ స్టడీ అబ్రాడ్ ఫెయిర్ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్రెడ్డి పాల్గొని ప్రారంభించి మాట్లాడుతూ విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశ ప్రక్రియపై స్పష్టత, స్కాలర్షిప్లు, విద్యా రుణాలు, వీసా సమాచారం, వివిధ దేశాల్లో విద్యా విధానాలపై అవగాహన కల్పించారు. ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్లో అమెరికా, యూకే, కెనడా, ఆస్ట్రేలియా, జర్మన్, ఫ్రాన్స్ వంటి దేశాల ప్రముఖ విశ్వవిద్యాలయాల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారన్నారు. వారు తమ విశ్వవిద్యాలయాల గురించి వివరించి విద్యార్థులతో ప్రత్యేక్షంగా మాట్లాడి సందేహాలు నివృత్తి చేశారు. కోర్సుల ఎంపిక, ప్రవేశ అర్హతలు, ఫీజుల గురించి సమాచారం, కెరీర్ ప్లానింగ్కు సహాయపడే అవసరమైన గైడెన్స్ విద్యార్థులకు అందించారు. జీఈసీఎఫ్ నిపుణులు యూనివర్సిటీ ప్రతినిధులు విద్యార్థులకు ప్రొఫైల్ బిల్డింగ్, ఎస్ఓపీ రాయడం, ఐఈఎల్టీఎస్/టివోఈఎఫ్ఎల్ ప్రిపరేషన్ వంటి అంశాల్లో మార్గనిర్దేశనం కల్పించి విదేశీ విద్యపై వారికి ఉన్న అపోహలు తొలగించి స్పష్టమైన అవగాహన అందించడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులలో గ్లోబల్ ఎక్స్పోజర్ పెంపొందించి వారికి ప్రపంచ స్థాయి విద్యా అవకాశాల పరిచయం చేస్తూ వారి భవిష్యత్తుకు దిశానిర్దేశం చేయడం ఈ ఎడ్యుకేషన్ ఫెయిర్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. ఐదవ, ఎడవ సెమిస్టరు బీటెక్ విద్యార్థులు, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.చంద్రమోహన్రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కె.సుధాకర్రెడ్డి, జీఈసీఎఫ్ ప్రతినిధులు లక్ష్మినారాయణన్, వెంకటేశ్వర, డాక్టర్ శ్రీనివాస్, సీజీసీ ఫ్యాకల్టీ కోఆర్డినేటర్స్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధికి శాస్త్రవేత్తలు అవసరం.



### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 08:** దేశ అభివృద్ధి కి, ప్రజల భవిష్యత్ పురోగతికి శాస్త్రవేత్తలు అవసరం అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. సోమవారం కలెక్టర్ కరకగూడెం జవహర్ నవోదయ విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పాఠశాల సమగ్ర పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా తరగతి గదులు, కిచెన్ షెడ్, స్టోర్ రూమ్, డైనింగ్ హాల్ ,మరుగుదొడ్లు, పాఠశాల పరిసరాలను ఆయన పరిశీలిస్తూ సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. కలెక్టర్ తరగతి గదిలో విద్యార్థులతో ఆత్మీయంగా ముచ్చటిస్తూ వారి జీవిత లక్ష్యాలను తెలుసుకున్నారు. విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అవ్వాలని తమ అభిలాషను తెలియజేయగా, కలెక్టర్ మాట్లాడుతూ వ్యక్తిగత లక్ష్యసాధనతో పాటు దేశాభివృద్ధికి తోడ్పడే దిశగా చదువుకోవడం, పరిశోధనలు చేయడం అత్యంత ముఖ్యమని సూచించారు. సమాజంలో ఉన్న సమస్యలకు పరిష్కారం చూపే ఆవిష్కరణలు, పరిశోధనలు చేయగలిగే శాస్త్రవేత్తలు దేశానికి ఎంతో అవసరమని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. తరువాత కలెక్టర్ డైనింగ్ హాల్ పరిశీలించి అక్కడ దోమలు, ఈగలు లోపలికి ప్రవేశించకుండా మెష్ ఏర్పాటు చేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అలాగే కూరగాయలు, పెరుగు తదితర పదార్థాలు నిల్వ చేసుకోవడానికి ఫ్రిజ్ ఏర్పాటు చేయాలన్న సిబ్బంది అభ్యర్థనపై వెంటనే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. విద్యార్థులు పరిశుభ్రమైన వాతావరణంలో ఆరోగ్యకరమైన, పౌష్టికాహారం తీసుకుంటూ చదువు కొనసాగించేలా అన్ని ఏర్పాట్లు ఉండాలని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన బ్రాండ్గా గుర్తింపు పొందాయని, ఆ ప్రతిష్టను నిలబెట్టే విధంగా అధికారులు ప్రతి విషయంలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. పాఠశాల పరిసరాలను శు భ్రంగా ఉంచి, విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు అందించాల్సిందిగా ఆయన సూచించారు. అదేవిధంగా విద్యార్థుల మానసిక, శారీరక అభివృద్ధికి అవసరమైన క్రీడా సామాగ్రి, లైబ్రరీ పుస్తకాలు త్వరలోనే ఏర్పాటు చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. కలెక్టర్ పాఠశాల సిబ్బందితో సమావేశమై విద్యార్థులకు అందజేస్తున్న సదుపాయాలు, ఉన్న సమస్యలను వివరంగా అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాల అభివృద్ధి కోసం చేపట్టవలసిన పనులను తమ దృష్టికి తీసుకువస్తే వాటిని ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని కలెక్టర్ భరోసా ఇచ్చారు.

# సమస్యలు చెబుతున్న పరిష్కరించని అధికారులు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జెడ్పి హెచ్ఎస్ పాఠశాలలో ఆవరణలో ఉన్న అండర్ గ్రౌండ్ వాటర్ ట్యాంక్ రంధ్రం గ్రామ ప్రజల ప్రాణాలను ముప్పులోకి నెట్టిందని తెలిపిన బడంగ్పేట్ బిజెపి నేతలు. పాఠశాల విద్యార్థులు అన్నం తిన్న తర్వాత అదే రంధ్రం నుండి వచ్చిన నీళ్లతో చేతులు, ఎంగిలి ప్లేట్లు కడుగుతున్నారని ఇదే ట్యాంక్ నీటిని గ్రామ ప్రజలకు తాగునీటిగా సరఫరా చేయడంతో బడంగ్పేట్ ప్రజలకు వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఈ పరిస్థితిని ఎంఈఓ, మున్సిపల్ కమిషనర్, డి.ఈ, శానిటేషన్ అధికారులకు పలుమార్లు తెలియజేసినా ఎవరూ పట్టించుకోలేదని, మీడియా ద్వారా, సోషల్ మీడియా ద్వారా సమస్య పెద్ద ఎత్తున బయటపడినా, అధికారులు కళ్లు మూసుకుని ఉన్నారని ప్రజల ఆరోగ్యంపై ఇంతటి నిర్లక్ష్యం చూపడం, బాధ్యతారాహిత్యం ప్రదర్శించడమే అవుతుందని బిజెపి నేతలు తెలిపారు. ఈ కార్యక్రమం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో తాత్కాలికంగా బీజేపీ నాయకులు స్వయంగా జాలితో ఆ రంధ్రాన్ని మూసివేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు నడికుడి యాదగిరి, మాజీ కార్పొరేటర్ గౌరా రమాదేవి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా జనరల్ సెక్రెటరీ కుంటి భాస్కర్, సీనియర్ నాయకులు జగదీశ్వర్ రాజు, కార్పొరేషన్ ఉపాధ్యక్షులు అగ్రిసెట్టి సైదులు, ప్రవీణ్ గౌడ్, బంగారు సాహిల్, ముదిగొండ అశ్విన్, బంటి తదితరులు పాల్గొన్నారు.




# గ్రీన్ భద్రాద్రి సేవలు అభినందనీయం.

భద్రాచలం ఏంవిఐ సంగం వెంకట పుల్లయ్య.

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 08 :** గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ వారి కార్యాలయం నందు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య మాట్లాడుతూ, రోజు రోజుకి పర్యావరణం దెబ్బ తింటుందని, అడవులు తగ్గి పోయి, వన్య ప్రాణులు అంతరించి పోతున్నాయని దీనికి కారణం మనిషి స్వార్థమే అన్నారు. గ్రీన్ భద్రాద్రి సంస్థ గత పద్నాలుగు సంవత్సరాలుగా నిరంతరం పెద్ద మొక్కలు నాటుతూ, వాటిని సంరక్షిస్తూ నేడు భద్రాచలాన్ని పచ్చని హారంగా మార్చిన ఘనత గ్రీన్ భద్రాద్రికే సొంతం అని, భవిష్యత్తులో గ్రీన్ భద్రాద్రి మరిన్ని పర్యావరణ హితమైన కార్యక్రమాలు చేపట్టాలని తన యొక్క సహాయ సహకారాలు గ్రీన్ భద్రాద్రికి ఎప్పుడూ ఉంటాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ భద్రాద్రి అధ్యక్షురాలు చిట్టె లలిత, కో ఆర్డినేటర్ పామరాజు తిరుమలరావు, గ్రీన్ భద్రాద్రి పాస్ట్ ప్రెసిడెంట్ జి.యస్. శంకర రావు, బోగాల శ్రీనివాసరెడ్డి, కామిశెట్టి కృష్ణార్జునరావు,ముప్వా దమయంతి, కుంచాల రాజారామ్, అడబాల వెంకటేశ్వరరావు, రాసమళ్ళ రాము, ఏ. రామిరెడ్డి, ప్రియాంక, సురేష్, భాస్కర్, మోటార్ వెహికల్ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రేమావతిపేట్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం





**గండిపేట(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ ప్రేమావతిపేట్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు మునీరాబేగం ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి శంకర్రాథోడ్ ముఖ్యఅతిథిగా హాజరైయ్యారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే అనార్థలను విద్యార్థులకు వివరించారు. త్రాగేనీటిని ప్లాసిట్టక్ బాటిల్తో గ్లాస్లతో తాగకుండా విద్యార్థులందరికి కమతం లక్ష్మి స్టీల్ వాటర్ బాటిల్స్ అందించారు. టీచర్ సరిత, అంగన్వాడీ టీచర్ వినోద, మాజీ విద్యా కమిటీ చైర్మన్ పోనమోని మల్లేష్యాదవ్, సహకారంతో విశ్వనాథ్, పాఠశాలకి చైర్స్ డోనేటగ్ చేశారు. టి.భవాని దాస్ పాఠశాలకి మైక్ సెట్ డోనేట్ చేశారు. పాఠశాలలో రాత్రి వెళ్లల్లో అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా వాటిని అరికట్టడానికి పాఠశాల ప్రాంగణంలో సీసీ కెమెరాలను స్వర్గీయ ఎడ్లకాడి నర్సింహ్మ జ్ఞాపకార్థం ఎడ్లకాడి సూర్యం కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరుపోశారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ జై రామ్ సంఘం అధ్యక్షులు గోల్కొండ రాజ్కుమార్, పుస్తకాల మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.



## నేలకొండపల్లి మైనారిటీ గురుకుల పాఠశాల జలగం నగర్ నుంచి అరేంపుల కు తరలింపు

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** నేలకొండపల్లి మైనారిటీ బాలుర గురుకుల పాఠశాల ప్రస్తుతం మున్నేరు నది పక్కన జలగం నగర్ లో కొనసాగుతుండగా వరదలకు బిల్డింగ్ శిథిలావస్థలో చేరగా మైనారిటీ గురుకుల పాఠశాలను ఆరెంపుల నందుగల మహమ్మదీయ క్యాంపస్ కు తరలించారు. రేపటినుండి పాఠశాల పునఃప్రారంభం అవుతుందని తరగతులు కూడా ప్రారంభిస్తున్నామని అట్టి విషయాన్ని తల్లిదండ్రులు విద్యార్థులు గమనించి రేపటినుండి పాఠశాలకు విద్యార్థులను తీసుకొని రావాలని 5 నుంచి 9వ తరగతుల వరకు ఖాళీగా(అన్ని కేటగిరిలలో )ఉన్న సీట్లను భర్తీ చేస్తున్నామని ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో కూడా ఎంఈసి సిఇసి గ్రూపులలో ప్రవేశాలు కల్పిస్తున్నామని ఈ సదావకాశాన్ని పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులు వినియోగించుకోవాలని పాఠశాల ప్రిన్సిపల్ బి.రాంబాబు ఓ ప్రకటనలో తెలియజేశారు. వివరాలకు ఈ క్రింది నెంబర్ 8328082806 ను సంప్రదించాలన్నారు.

## మోదీ చిత్రపటానికి మునుగోడులో పాలాభిషేకం

**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** కేంద్రప్రభుత్వం నిత్యవసర సరుకులు ఆహార పదార్థాలపై పన్ను 18 % నుంచి 12 శాతం నుంచి 5 శాతం పన్ను రేట్లు తగ్గించి సాధారణ ప్రజలపై పన్ను భారాన్ని తగ్గించి అంత్యోదయ యోజన సిద్ధాంతానికి అనుగుణంగా పనిచేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతూ మోదీ చిత్రపటానికి బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యములో అంబేద్కర్ చౌరస్తాలో పాలాభిషేకం చేశారు.ఈ పన్నుల శాతాన్ని తగ్గించడం వల్ల పేద మధ్యతరగతి కుటుంబాలకు చాలా మేలు జరుగుతుందని అన్నారు.



# రాజీవ్ స్వగృహ జలజ ప్రాజెక్టు కొనుగోలు చేసిన తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

**స్వగృహ కార్పొరేషన్ కు రూ. 87.41 కోట్ల ఆదాయం**

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ కు చెందిన జలజ టౌన్ షిప్ విక్రయ ప్రక్రియ సోమవారం నాడు ముగిసింది. ఈ సుమారు 9.5 ఎకరాల విస్తీర్ణంలో 8 టవర్లుగా నిర్మించిన ఈ టౌన్ షిప్ ను తెలంగాణా గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ సహకార గృహ నిర్మాణ సంఘం రూ. 87.41 కోట్ల కు కొనుగోలు చేసిందని రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ విపి గౌతం తెలిపారు. ఈ టౌన్ షిప్ విక్రయానికి సంబంధించి రెండు నెలల క్రితం నోటిఫికేషన్ ద్వారా ఆసక్తి ఉన్న ఉద్యోగ సహకార సంఘాలు బిల్డర్లు డెవలపర్స్ ఇతరత్రా గ్రూప్ హౌసింగ్ పై ఆసక్తి ఉన్న సంస్థల నుంచి రూ. 5 కోట్ల ఇఎండి గా నిర్ధారిస్తూ దరఖాస్తులను ఆహ్వానించారు. చదరపు గజానికి నామమాత్రంగా రూ. 1150/- ధరను నిర్ధారించి ఒకటి కంటే సంఖ్యలో దరఖాస్తులు వచ్చిన పక్షంలో లాటరీ ద్వారా కేటాయించాలని నిర్ణయించారు. అధికారుల సమక్షంలో సోమవారం నాడు ఖమ్మం జలజ టౌన్ షిప్ లో నిర్వ హించిన



ప్రక్రియలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకున్న తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ వారికి కేటాయించినట్లు రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ తెలిపారు. ప్రస్తుత ఏదులాపురం మున్సిపల్ పరిధిలోని పోలేపల్లిలో నిర్మించిన ఈ ప్రాజెక్టులో 576 ఫ్లాట్లు అసంపూర్తిగా ఉన్నాయని వీటి నిర్మాణం పూర్తి అయితే ఈ టౌన్ షిప్ ఖమ్మం లో ఒక ల్యాండ్ మార్క్ గా రూపొందుతుందని ఆయన పేర్కొన్నారు.

# గణపతి లడ్డూను కైవసం చేసుకున్న ముస్లీం కుటుంబం

**వరుసగా నాల్గొవసారి కైవసం చేసుకోని స్ఫూర్తిదాయకం**

**గండిపేట(క్రైం మిర్రర్):** బండ్లగూడ మున్సిపల్ కార్పొరేషన్ తిరుమల హిల్స్ కాలనీలో ఏర్పాటు చేసిన గణపతి ఉత్సవాలలో భాగంగా చివరి రోజు లడ్డు వేలం పాట నిర్వహించడం జరిగింది. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమం ఒక వినూత్న రీతిలో లడ్డు వేలంపాట కొనసాగుతూ వస్తుంది. హిందూ సాంప్రదాయ బద్ధంగా జరిగిన పూజా కార్యక్రమంలో లడ్డూను వరుసగా నాలుగోసారి కాలనీకి చెందిన సల్మా కుటుంబం 1,41,500 రూపాయలకు కైవసం చేసుకుని అందర్నీ ఆశ్చర్యానికి గురిచేసింది. మతాలకు అతీతంగా కాలనీవాసులు అందరూ కలిసిమెలిసి ఉండడం ఎంతో ఆనందదాయకం.. ఇలా ఒక్కసారి కాదు వరుసగా నాలుగు సార్లు పోటీపడి మతాలకు అతీతంగా దేవుళ్ళందరూ ఒక్కటే అని రుజువు చేస్తూ లడ్డూ వేలం పాటలో పాల్గొని కాలనీవాసులందరినీ ఏకతాటి పైకి తీసుకొచ్చిన పండగ ఇది అని కాలనీ ప్రెసిడెంట్ హరీష్ గౌడ్ తెలియజేశారు .ఈ విధంగా ముస్లిం సోదరులు వేలంపాట లో పాల్గొని కార్పొరేషన్ లోనే స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ హరీష్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సంజీవ్,



జనరల్ సెక్రటరీ రత్నాకర్, గణేష్ కమిటీ సభ్యులు, కాలనీ పెద్దలు, చిన్నారులు ,మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మణికొండ జెడ్పీహెచ్ఎస్లో ఘనంగా ఉపాధ్యాయుల దినోత్సవం

**గండిపేట(క్రైం మిర్రర్):** తల్లిదండ్రుల తరువాత గురువే దైవం అని దీనిని ప్రతి విద్యార్థి తెలుసుకోవాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి అన్నారు. మణికొండ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా హజరై ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు తాను అనునిత్యం కొత్త విషయాలను తెలుసుకోని విద్యార్థులకు బోధిస్తూ వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, శ్రీరాములు, బీరప్ప, రవి కాంత్ రెడ్డి, గంగాధర్, రాజేష్, శివగంగ, శ్రవణ్ కుమార్, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల శిక్షణ పూర్తి

**గండిపేట(క్రైం మిర్రర్):** తెలంగాణ వ్యాప్తంగా కొత్తగా రిక్రూట్ అయిన 102 మంది అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ల శిక్షణ సోమవారం ముగిసినట్లు సీనియర్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎంవీఐ నవీన్‌లు తెలిపారు. వారు మాట్లాడుతూ వివిధ అంశాలపై ఆరు నెలల పాటు కొనసాగిన శిక్షణలో చాలా విషయాలు నేర్పించడం జరిగిందన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న నూతన ఇన్‌స్పెక్టర్లను వివిధ జిల్లాలకు అలాట్మెంట్ చేశారన్నారు. రంగారెడ్డి జిల్లాకు 22 మంది అసిస్టెంట్ మోటర్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లను అలాట్ చేశారన్నారు. ఇప్పటి వరకు ఒరల్ పాఠాలు విన్న ఇన్‌స్పెక్టర్‌లకు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎలా చేయాలి అనే అంశంపై సుధీర్ఘంగా వివరించారు. నిబంధనలకు విదర్ధంగా తిరుగుతున్న వాహనాలకు కేసులు ఎలా రాయాలి, ఏఏ వాహనాలకు జరిమానాలు ఎలా ఉంటాయి, అనే అంశాలపై పలు విషయాలు వివరించడం జరిగిందన్నారు. ఈ శిక్షణ 20 రోజులతో పాటు కొనసాగుతున్నట్లు వివరించారు.





తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న పీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ, మహేశ్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)



తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి(బాలాపూర్ క్రైమ్ మిర్రర్)


## క్యాండ్యూట్ కాలువ దీనావస్తలో ఉన్న నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

**గండిపేట(క్రైం మిర్రర్):** ప్రజలకు త్రాగునీటిని అందించే క్యాండ్యూట్ కాలవ దీనావస్తలో ఉన్నా అధికారులు నిమ్మకునీరెత్తినటుల వ్యవహిస్తున్నారని భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఇంజనీర్ సర్ విశ్వేశ్వర రావు పర్యవేక్షణలో ఉస్మాన్ సాగర్ గండిపేట రిజర్వాయర్ నుండి నీటి గురుత్వాకర్షణ సహజ శక్తి ద్వారా హెరిటేజ్ ఛానెల్ అనబడే నీటి కాలువ కోకాపేట, నార్సింగి, పుప్పాలగూడ, మణికొండ, షేక్పేట, మెహదీపట్నం గుండా ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్ వరకు త్రాగు నీరు వెళ్ళడానికి గాను కట్టిన క్యాండ్యూట్ కాలువ నేడు దీనావస్తలో ఉన్న విషయం పలుమార్లు జలమండలి అధికారులకు తెలియ పరచినను, ఈ విషయమై ప్రజా సౌకర్యార్థం తగిన చర్యలు తీసుకోవలిసిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు గమ్మున ఉండడం వారి ప్రత్యేకతగా ఉన్నదని స్థానికులు వాపోయారన్నారు. త్రాగు నీరు వృథాగా ఇరువై నాలుగు గంటలు ధారాలముగా ప్రవహిస్తున్న పరిస్థితి ప్రత్యేకగా పాత ఆంధ్రాబ్యాంక్ ఎదురు వీధి చైతన్య కాలేజీ నుండి పందేన్వాగు కాలువ వరకు గల పరిస్థితినీ స్థానిక ప్రజలతో పాటు స్థానిక భారత రాష్ట్ర సమితి ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, యువ విభాగపు అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, యువ నాయకుడు తిరుపతి తెలియ పరుస్తూ ఇట్టి విషయమై వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసన్నారు.



# టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను సన్మానించిన నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 08 :** పటిష్టమైన నాయకత్వంతో పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ రాష్ట్రంలో పార్టీని బలోపేతం చేయడంతో పాటుగా జనహిత పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి మహేష్ కుమార్ గౌడ్ చేస్తున్న కృషి అభినందనీయమని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. గాంధీ భవన్లో జరిగిన టీపిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగిన టీపీసీసీ విస్తృత కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిధులుగా ఏఐసిసి ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రి పొన్నం ప్రభాకర్ లు పాల్గొన్న హాజరైన ఆయన మహేష్ కుమార్ గౌడ్ టీపీసీసీ చీఫ్ గా నియామకమై ఏడాది అయిన సందర్భంగా శాలువాతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతు ప్రజల గుండెల్లో పదిలమైన స్థానం సంపాందించుకున్న ప్రజా నాయకుడని ప్రతి కార్యకర్తకు




అందుబాటులో పార్టీ ని బలోపేతం చేస్తున్న కృషివల్ల రాష్ట్రంలో పార్టీ ఇంకా బలోపేతం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జైబాపు జైబీమ్ జైసంవిదాన్ నాయకులు ప్రమోద్ కుమార్, సంవిదాన్ బచావ్ మెంబర్ ఏనుగుల అర్జున్రావు పాల్గొన్నారు.

## మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగంలో 13వ ర్యాంకు సాధించిన కల్లెట్ల అరుణ్ సాగర్



**హైదరాబాద్, సెప్టెంబర్ 08(క్రైమ్ మిర్రర్):** తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి పీజీ ప్రవేశ పరీక్షల్లో ( సిపిజిఈటి ) ఎమ్మెస్ డబ్ల్యూ - మాస్టర్ ఆఫ్ సోషల్ వర్క్ విభాగంలో రాష్ట్రస్థాయిలో /తెలంగాణ స్థాయిలో కల్లెట్ల అరుణ్ సాగర్ కి 13 వ ర్యాంకు లభించింది .. గత కొన్ని సంవత్సరాలుగా సహస్ర వేదిక్ సేవా సమితి తరపున ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న వారు ప్రస్తుతము యూత్ ఫర్ సేవ వాలంటీర్ సంస్థ హైదరాబాద్ కళాశాలల విద్యార్థి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నారు . వీరికి వచ్చిన ర్యాంకు ప్రకారం ఇప్పుడు ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజీ(ఓయూపీజీసీ) లో అడ్మిషన్ వచ్చే అవకాశం ఉంది

# ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి త్రాగునీటి సరఫరా పథకం పేస్-2,3 శంకుస్థాపన





హజరైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు

**గండిపేట(క్రైం మిర్రర్):** నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు గోదావరి తాగునీటి సరఫరా పథకాన్ని ప్రారంభించినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి తెలిపారు. సోమవారం గండిపేట మండలం ఉస్మా న్ సాగర్ వద్ద రూ.7360 కోట్ల వ్యయంతో చేపట్టనున్న గోదావరి త్రాగునీటి సరఫరా పథకం ఫేస్ -2, 3 శంకుస్థాపన కు ముఖ్యమంత్రి హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ వందేళ్లకు పైగా ఈ నగరానికి తాగు నీరు అందుతున్నాయంటే ఆనాటి నిజాం సర్కార్ దూరదృష్టినే కారణమని, కోటికిపైగా జనాభా ఉన్న హైదరాబాద్ నగరానికి తాగునీరు అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎంతో కృషి చేశాయని గుర్తు చేశారు. 1965 లో మంజీరా నది నుంచి, 2002 లో కృష్ణా నదీ జలాలను మూడు దశల్లో నగరానికి తరలించి ప్రజల దాహార్తిని తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాలదని వివరించారు. కాంగ్రెస్ తెచ్చిన గోదావరి జలాలను నెత్తి మీద చల్లుకుని తామే ఏదో చేసినట్టు కొందరు నమ్మించారని, నెత్తిమీద నీళ్లు చల్లుకున్నంత మాత్రాన వాళ్ల పాపాలు తొలగిపోవని, మళ్లీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తరువాతే గోదావరి జలాల తరలింపునకు ముందడుగు పడిందని ముఖ్యమంత్రి తెలిపారు. కాలుష్యమయమైన మూసీతో నల్లగొండ జిల్లా వాసులు ఫ్లోరైడ్, ఇతర సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, విషతుల్యమైన మూసీని ప్రక్షాళన చేస్తానని నల్లగొండ జిల్లా ప్రజలకు ఆనాడే మాట ఇచ్చానని, ఇందుకోసం మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేశామని, ప్రక్షాళన చేసి తీరుతామని చెప్పారు. 20 టీఎంసీల గోదావరి జలాలను హైదరాబాద్ కు తరలించబోతున్నామని, ఇందులో 16 టీఎంసీలను హైదరాబాద్ తాగునీటి కోసం, 4 టీఎంసీల ను చెరువులను నింపుకుంటూ మూసీకి తరలించి మూసీని ప్రక్షాళన చేస్తామన్నారు. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్లు ఎందుకు మూసీ నది ప్రక్షాళన చేయలేదన్నారు. శ్రీపాద ఎల్లంపల్లి నుంచే గోదావరి జలాలను హైదరాబాద్ తరలిస్తున్నాం, ఆ సంగతి మరిచిపోయి కొందరు మల్లన్నసాగర్ అని మాట్లాడుతున్నారని అన్నారు. తుమ్మిడిహెట్టీ దగ్గర ప్రాణహిత చేవెళ్ల కట్టి ఆదిలాబాద్, రంగారెడ్డి జిల్లాల రైతులకు సాగునీరు అందిస్తామని చెప్పారు. ప్రపంచ స్థాయి నగరంగా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేస్తామని, అభివృద్ధికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రైసింగ్-2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9 న తెలంగాణ సమాజానికి అంకితం ఇస్తామని, ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా మా ప్రభుత్వం తిప్పికొడుతుందని ఆయన తెలిపారు. ఇది ఇందిరమ్మ రాజ్యం.. పేదోళ్ల రాజ్యం.. ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు న్యాయం జరుగుతుందిని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు ఉందని, కోటిన్నరకు పైగా జనాభా ఉన్న నగరానికి భవిష్యత్తు అవసరాల దృష్ట్యా నాడు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను తీసుకురావడం జరుగుతుందని అన్నారు. హైదరాబాద్ నగరానికి నిజాం అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని అన్నారు. రాష్ట్రం వచ్చిన పదేళ్లలో గత ప్రభుత్వం గోదావరి నుంచి చుక్క నీరు అందించలేదన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆ దిశగా చిత్తశు ద్ధితో కృషి చేస్తోందన్నారు. పెరుగుతున్న జనాభా అవసరాలకు అనుగుణంగా హైదరాబాద్ లో మౌలిక సదుపాయాల కల్పనలో గత ప్రభుత్వం విఫలమైందని , మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే జంటనగర వాసులకు తాగునీటికి ఇబ్బంది కలగకుండా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఈ బృహత్తర ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టామని చెప్పారు. భవిష్యత్ తరాల అవసరాలకు అనుగుణంగా రాబోయే రెండేళ్లలో హైదరాబాద్ ను అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దేలా అవసరమైన ప్రణాళికలను రూపొందిస్తున్నామని, వాటిని పకడ్బందీగా అమలు చేస్తున్నామని అన్నారు. భావితరాల కోసమే మూసీ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టామని, నగరవాసులకు అంతర్జాతీయ జీవన ప్రమాణాలను అందించాలన్నదే మా సంకల్పమని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, ఎమ్మెల్యే లు, ఎమ్మెల్సీ లు, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.







